సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

• పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతున్నమ ంత్రిజూ పల్లి కృష్ణారావు

వీపనగండ్ల, మార్చి10 : ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని తూంకుంట గ్రామంలో కాంగ్రెస్ మండల ముఖ్య కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా కార్యకర్తలతో మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పరిష్కరించాల్సిన సమస్యలపై చర్చించారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న సింగోటం రిజర్వాయర్- గోపల్‌దిన్నె రిజర్వాయర్ లింక్ కెనాల్ పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణాలు పూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, మహాలక్ష్మి వంటి పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీరయ్య, నాయకులు మదన్ మోహన్‌రావు, సుదర్శన్ రెడ్డి, బాల్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, నారాయణ రెడ్డి, రాంబాబు, రాజు, వెంకట్‌రెడ్డి, నర్సింహ, జయప్రకాశ్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

పాన్‌గల్, మార్చి 10 : మండలంలోని కేతేపల్లి గ్రామంలో డబుల్‌రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని గ్రామస్తులు ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వినతిపత్రం అందజేశారు. వనపర్తి-కొల్లాపూర్ డబుల్‌రోడ్డు విస్తరణ పనులు పూర్తయి కేతేపల్లి లో డబుల్‌రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఎన్నికల కోడ్ అనంతరం పనులు చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో విష్ణు, శ్రీకాంత్, మల్లేశ్, గోపాల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, మార్చి 10 : జిల్లా కేంద్రంలోని 6వవార్డుకు చెందిన నందిమల్ల సవరమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వార్డు కౌన్సిలర్ రవి, నాయకులతో కలిసి ఆదివారం వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మాజీ మంత్రి వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత బస్టాండ్ స్థలదాత మృతికి సంతాపం

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత, మార్చి 10 : అమరచింత ఆర్టీసీ బస్టాండ్‌కు రెండు ఎకరాల సొంత భూమిని విరాళంగా ఇచ్చిన దాత కమ్మెట లక్ష్మారెడ్డి (82) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డితోపాటు వివిధ రాజకీయపార్టీల నాయకులు పరామర్శించారు.

ప్రశాంతంగా సైనిక్‌స్కూల్ రాతపరీక్ష

మదనాపురం, మార్చి 10 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన (టీఎస్ డబ్ల్యూఆర్) సైనిక్‌స్కూల్ రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం ఐదు, ఆరు తరగతులలో చేరే విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించేందుకు నిర్వహించే ఈ అర్హత పరీక్షా కేంద్రాన్ని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల ఆర్‌సీవో విద్యాలత తనిఖీ చేశారు. మొత్తం 215మంది విద్యార్థులు గానూ తొమ్మిది మంది గైర్హాజరు కాగా 206మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్ష కేంద్రం నిర్వాహకులు తెలిపారు.

ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి

గద్వాల అర్బన్, మార్చి 10 : మల్టీ జోన్-2లో నిలిచిపోయిన ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని టీటీయూ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న ఆదివారం ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఉపాధ్యాయుల బదిలీలపై నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందన్నారు. తక్షణమే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీటీయూ సభ్యులు ఈశ్వర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, ఈశ్వర్, గోపినాథ్, గజేంద్ర, భాస్కర్ ఉన్నారు.

మానవత్వం చాటుకున్న పశువైద్య సిబ్బంది

గద్వాల అర్బన్, మార్చి 10 : కదలలేని స్థితిలో ఉన్న ఒక ఆవుకు పశువైద్య సిబ్బంది బాషా ప్రథమ చికిత్స అందించిన ఘటన ఆదివారం జిల్లాకేంద్రంలో చోటు చేసుకున్నది. జిల్లా కేంద్రంలోని కో-ఆపరేటివ్ బ్యాంక్ సమీపంలో రెండు రోజులుగా ఒక ఆవు కదలలేని స్థితిలో ఉన్న విషయాన్ని ఒక జర్నలిస్టు పశువైద్య సిబ్బందికి సమాచారం అందించాడు. దీంతో పశువైద్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఆవుకు ప్రథమ చికిత్స చేసి మానవత్వం చాటుకున్నారు. మూగ జీవాలకు ఎక్కడైనా సరే..అనారోగ్య సమస్యతో ఉంటే తనకు సమాచారం అందిస్తే తన వంతు సహకారం అందిస్తానని బాషా పేర్కొన్నారు.

ఆలయాలకు పోటెత్తారు

• ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు • అభిషేకాలు, అర్చనలు, దాతల అన్నదాన కార్యక్రమాలు

వనపర్తి, మార్చి 10 : మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అచ్యుతాపురంలోని పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో. చిమనగుంటపల్లి లక్ష్మీనర్సింహ ఆలయం, పెద్దగూడెం గ్రామ శివారులోని ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వార్లకు అభిషేకాలు, అష్టోత్తర, మహామంగళ హారతి, హోమాలు నిర్వహించి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను భక్తులు ఊరేగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, మార్చి 10: మండలంలోని డీ బూడిదపాడు ఆంజనేయ స్వామి ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆకుపూజ, కుంకుమార్చనలు, అభిషేకాలు, పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడి నెలకొన్నది.

ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 10: మండల కేంద్రంలోని శివాలయంలో అమావాస్య సందర్భంగా ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం నవగ్రహాలను పూజించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పెబ్బేర్ మండలంలో..

పెబ్బేరు, మార్చి 10: ఆదివారం అమవాస్య సందర్భంగా పెబ్బేరు మండలంలోని పలు ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ముఖ్యంగా ఆంజనేయస్వామి ఆలయాలను భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని వీరంపేట, మిట్ట ఆంజనేయస్వామి ఆలయాలతో పాటు.. కిష్టారెడ్డిపేటలోని వేణుగోపాలస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు ఏర్పాటు చేశారు. అలాగే, పాతపల్లిలోని చింతలకుంట ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వాహకులు విశేష పూజలు చేశారు. పలు ఆలయాల్లో భజన కార్యక్రమాలతో పాటు, రాత్రి జాగరణలు కూడా నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కేటీదొడ్డి, మార్చి 10 : మండలంలోని వెంకటాపురం వేంకటేశ్వరస్వామి ఆలయం, మండల కేంద్రంలోని శివాలయం, నందిన్నె మల్లికార్జున ఆలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. పాగుంట వేంకటేశ్వర ఆలయానికి కర్ణాటక నుంచి భక్తులు పాదయాత్రగా వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. పాగుంట వెంకన్న కల్యాణం వైభవంగా నిర్వహించారు. శివుడికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

పెద్ద చింతరేవులలో..

ధరూరు, మార్చి 10 : మండలంలోని పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయానికి అమావాస్యను పురస్కరించుకుని ఆదివారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా భక్తులు దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉండి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు వ్యవసాయ యంత్ర పరికరాలకు ఆయుధ పూజలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు చక్రపాణి జోషి, చైర్మన్ గిరిరావు పాల్గొన్నారు.

బీచుపల్లిలో అమావాస్య పూజలు

ఇటిక్యాల, మార్చి 10: బీచుపల్లి క్షేత్రంలో వెలిసిన అంజన్నకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు సందీపాచారి, మారుతాచారి వాల్మీకి పూజారులు స్వామివారికి పంచామృత అభిషేకం, ఆకుపూజ, మహామంగళహారతి, తీర్థ ప్రసాదాల నివేదన నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ క్యూలైన్‌లు కిక్కిరిసిపోయాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీవారు అన్ని ఏర్పాట్లను చేపట్టారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, మార్చి 10: ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం ఆదివారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు రవిచారి, ధీరేంద్రదాస్ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి బిందెసేవ, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు కాకతీయ టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, నరేందర్, చంద్రశేఖర్ రెడ్డి, నాయికి మధు, రాముడు, వీరారెడ్డి, శేఖరయ్య , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సద్ద లోనిపల్లిలో శ్రీ కృష్ణస్వామిని పాల్వాయిలో అడవి అంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు.

వైభవంగా రథోత్సవం

మల్దకల్, మార్చి 10 : మండలంలోని బిజ్వారంలో శనివారం రాత్రి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భీమేశ్వర ఆలయం నుంచి పార్వతీపరమేశ్వరి విగ్రహాలను



పెద్దవి ంతరేవులఆ ంజనేయస్వామిఆ లయంలో దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

రథంలో ఉంచి గ్రామంలో ఊరేగించారు. ప్రజలు దేవుడికి మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, మార్చి 10 : మండలకేంద్రంలోని ఘన లింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూసాపేట మండలానికి చెందిన ముచ్చర్ల లక్ష్మీ నర్సింహులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు జరిపించారు. అనంతరం నిర్వాహకుడు కమ్మరి గోపి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

వైభవంగా పల్లకీసేవ

గోపాల్‌పేట, మార్చి 10 : మండలంలోని బుద్దారం గండి ఆంజనేయస్వామి ఆలయంలో మధ్యాహ్నం 12గంటలకు పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ ఆవరణలో నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తికి చెందిన గుంటి కరుణాకర్ భక్తులకు అన్నదానం చేశారు.

రథోత్సవం.. రమణీయం

అయిజ, మార్చి 10: తెలంగాణ సరిహద్దులోని గణదళంలో వెలిసిన పంచముఖ ఆంజనేయస్వామి రథోత్సవం రమణీయంగా నిర్వహించారు. అర్చకులు స్వామికి అభిషేకం, ఆకుపూజ, పుష్పాభిషేకం నిర్వహించారు. అలాగే అయిజలోని తిక్కవీరేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కట్టకింద తిమ్మప్పస్వామి, వీరబ్రహ్మేంద్ర శివరామాంజనేయస్వామి, ఉత్తనూర్ ధన్వంతరి వేంకటేశ్వర స్వామి, తుపత్రాల ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

బిజ్వారంలో రథోత్సవానికిహా జరైనభ క్తులు

గట్టు మండలంలో..

గట్టు, మార్చి 10 : మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో అమావాస్యను పురస్కరించుకొని ప్రజలు గట్టులోని గండి ఆంజనేయస్వామి, వీరభద్రస్వామి, మాచర్లలోని చెన్నకేశవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ఆలయాల్లో భక్తులకు అన్నదానాలు నిర్వహించారు.

పూజలు చేసిన చిన్నారెడ్డి

పెద్దమందడి, మార్చి 10 : మండలంలోని జంగమాయిపల్లిలోని కొమ్ముల గట్టు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఆదిత్యరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు, పూజారులు స్వాగతం పలికారు. వారితో పాటు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పెంటన్న, జిల్లా నాయకులు సత్యారెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, సుభాష్‌గౌడ్, బాలరాజు, రమేశ్, రాములు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దేవన్న, దివాకర్‌యాదవ్, వంశీ, రోహిత్, చంద్రశేఖర్, దిలీప్‌కుమార్‌యాదవ్, నర్సింహ, యాదయ్య, రాఘవేందర్‌రెడ్డి, నవీన్, చరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలోఅ ంజన్ననుప ల్లకీలోఊ రేగిస్తున్న భక్తులు

కేటీదొడ్డి : పాగుంట వెంకన్న మూలవిగ్రహాలతోఅర్చకులు

గణదళంలోర థంపైవిహా రిస్తున్నప ంచముఖఆ ంజనేయస్వామి

బీచుపల్లిలో క్యూలైన్‌లో బారులుదీరిన భక్తులు

నేటి 'ప్రజావాణి' రద్దు

గద్వాల, మార్చి 10 : జిల్లాలో స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈనెల 11వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ బీఎం సంతోష్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి ప్రజావాణి కార్యక్రమానికి రావద్దని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని కలెక్టర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 10: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందగా.. ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన ఆదివారం ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. శ్రీరంగాపురం మండలం జానంపేటకు చెందిన మహేశ్(18), బాలు, వీరేశ్ బైక్‌పై ఎర్రవల్లికి బయలుదేరారు. ట్రిపుల్‌రైడ్‌తో అతివేగంగా వెళ్తూ విజయ ఆయిల్‌మిల్ ఎదురుగా జాతీయ రహదారిపై స్టాపర్స్ దిమ్మెలకు ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో మహేశ్ అక్కడికక్కడే మృతిచెందగా.. బాలు, వీరేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను గద్వాల దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

గద్వాల అర్బన్, మార్చి 10 : మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును ఇద్దరు దుండగులు చోరీ చేసిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన జయలక్ష్మి ఆదివారం ఇంటి నుంచి రాఘవేంద్ర స్వామి గుడికి బయలుదేరింది. మార్గమాధ్యలో ఇద్దరు దుండగులు అమెను అడ్డగించి మహిళ మెడలో 5తులాల బంగారు గొలుసును అపహరించుకుపోయారు. జయలక్ష్మి ఫిర్యాదు మేరకు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

సేవాగుణం ఉండడం సంతోషం

• ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా

మానవపాడు,మార్చి 10: కులమతాలకు అతీతంగా సహాయ, సహకారాలు అందించేందుకు సొసైటీని ఏర్పాటు చేసి ముందుకు రావడం చాలా సంతోషదాయకమని ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జామియా మసీదులో ఆల్‌కైరా మైనార్టీ సొసైటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలో అన్నికులాలను ఆదుకోవడమే లక్ష్యంగా సొసైటీని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. మసీదు చుట్టూ అసంపూర్తిగా ఉన్న ప్రహరీ నిర్మాణం చేయాలని ఎమ్మెల్సీకి ముస్లింలు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, మురళీరెడ్డి, వెంకట్రాముడు, శేఖర్‌రెడ్డి, సాయిబాబ, మల్లికార్జున్‌రెడ్డి, చోటే, సుంకన్న, మైబు, సిరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీభ వనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమాగా తీయడం హర్షణీయం

మాట్లాడుతున్నజెడ్పీ చైర్మన్‌లో కనాథ్‌రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 10: మహానీయుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రపై సినిమాను తీయడం హర్షించదగ్గ విషయమని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని యాదవ సంఘ భవనంలో సబ్బండ వర్గాల నాయకులతో దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణం కోసం దర్శకుడు సేనాపతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న 33జిల్లాలు తిరుగుతూ ఒక మంచి చరిత్రను బహిర్గతం చేసేందుకు కృషి చేయడం అభినందనీయమని దర్శకుడు సేనాపతిని ఆయన అభినందించారు. సమావేశంలో అన్ని కులాలు, ప్రజా సంఘాల నాయకులు ఖాదర్‌పాషా, గట్టయ్య, ఆంజనేయులు, నాగేంద్రసాగర్, రాజరాంప్రకాశ్, బాలనారాయణ, వెంకటనారాయణ, మున్నూరు రవీందర్, శ్రీను, సత్యనారాయణ, నాగరాజు, రాజు ఉన్నారు.

ఆల్ ఇండియా చెస్ పోటీల్లో గురుకుల విద్యార్థిని ప్రతిభ

కొత్తకోట,మార్చి10 : కొత్తకోట ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని జె.లక్ష్మి చెస్ క్రీడల్లో ప్రతిభను చాటినట్లు ప్రిన్సిపాల్ మాలతీ తెలిపారు. ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ప్రకటించిన ఇంటర్ నేషనల్ చెస్ రేటింగ్‌లో 1472 రేటింగ్ సాధించినట్లు ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థిని లక్ష్మిని ప్రిన్సిపాల్ అభినందించి ముమ్ముందు మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.

జ్యోతిష్కుడికి శిరోమణి పురస్కారం

గద్వాలటౌన్/కొత్తకోట, మార్చి 10 : జిల్లా కేంద్రానికి చెందిన కరణం వేణుగోపాలరావు జ్యోతిష్య సంబంధమైన జాతకాలు, వివాహం, సంతాన యోగం, ఉద్యోగం ఇతర వాటిపై పలు సెమినార్‌లలో చర్చలు నిర్వహించారు. అలాగే టైమింగ్ ఆఫ్ ఈవెంట్, సంతాన, వివాహ యోగంపై కేపీ కేసీఐఎల్ పద్ధతిలో ఆంగ్లం, తెలుగులో ఆర్టికల్స్ రాశారు. దీంతో పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం జ్యోతిష్య సదస్సును నిర్వహించి ఆయనకు జ్యోతిష్య శిరోమణి పురస్కారాన్ని యూనివర్సిటీ వారు అందజేశారు.

జోరుగా ఆస్తిపన్ను వసూలు

అయిజ, మార్చి 10: మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూళ్లలో బిల్ కలెక్టర్లు జోరు పెంచారు. మార్చి 31తో 2023-24 ఏడాది గడువు ముగుస్తుండడంతో ఆస్తి, వ్యాపార, వాణిజ్య పన్నులు వసూలు చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ సత్యబాబు పర్యవేక్షణలో రెవెన్యూ, బిల్ కలెక్టర్లు ఆస్తిపన్ను వసూలు ముమ్మరం చేశారు. ఆస్తిపన్ను బకాయిలు అధిక మొత్తంలో ఉన్న ఇండ్ల యజమానులకు అవగాహన కల్పించి పన్నులు చెల్లించేలా చూస్తున్నారు. ఆదివారం పట్టణంలో వ్యాపార, వాణిజ్య, ఇండ్లకు చేరుకుని పన్నులు వసూలు చేశారు. బిల్ కలెక్టర్లకు టార్గెట్లు పెట్టడంతో పన్ను వసూలును పక్కాగా చేపట్టారు. ఈనెల చివరిలోగా ప్రజలు ఆస్తిపన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ సత్యబాబు తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి..శవమయ్యాడు

బాల్‌చంద్రయ్య(ఫైల్)

గోపాల్‌పేట, మార్చి 10 : దైవ దర్శనానికి వెళ్లి అదృశ్యమైన వ్యక్తి ఏడుల రిజ్వాయర్‌లో శవమై కనిపించాడు. ఎస్సై తిరుపతిరెడ్డి కథనం మేరకు.. రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన కందె బాల్‌చంద్రయ్య (69) మూడు రోజుల కిందట గ్రామ సమీపంలోని గట్టు మల్లయ్యస్వామి జాతరకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. ఇదిలా ఉండగా అదృశ్యమైన బాల్‌చంద్రయ్య ఆదివారం పాత బండ రావిపాకుల సమీపంలోని ఏడుల రిజ్వాయర్‌లో శవమై జాలరులకు కనిపించాడు. జాలరులు గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని బాల్‌చంద్రయ్యగా గుర్తించారు. మృతుడి కొడుకు బాలపీరు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి, రేవల్లి ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య యాదమ్మ ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

సావిత్రీబాయి ఫూలే స్ఫూర్తితోఎ దగాలి

వనపర్తి టౌన్, మార్చి 10 : దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి ఫూలే స్ఫూర్తితో మహిళలు ఎదగాలని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో సావిత్రీబాయి ఫూలే వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజాచారి, వ్యాఖ్యాత నాయకంటి నర్సింహశర్మ, సుధానర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు మండ్ల దేవన్ననాయుడు, బాలేమియా, పరమేశ్వరాచారి, సత్యంచారి, మాధవాచారి, గంధం గట్టయ్య, గండు శివుడు, రాంబాబు, వెంకటేశ్ ఉన్నారు.

సావిత్రీబాయిఫూలేకు ఘననివాళి

ఉండవెల్లి మార్చి 10: మండల కేంద్రంలో సీఐటీయూ, హమాలీ సంఘం, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రీబాయి ఫూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మద్దిలేటి, వెంకటేశ్వర్లు, రాంబాబు, గోవింద్, మధుశేఖర్, పెద్దయ్య, నాగరాజు, నాగన్న, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, మార్చి 10 : మండలంలోని బిజ్వారం గ్రామంలో సావిత్రీ బాయి ఫూలే వర్ధంతిని ఆదివారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, తిమ్మారెడ్డి, తిరుమలేశ్, యవకులు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, మార్చి 10 : సావిత్రీబాయి ఫూలే తోనే సమాజంలో మహిళా విద్యాభివృద్ధి సాగుతుందని జెడ్పీటీసీ బాసు శ్యామల అన్నారు. మండలంలోని బలిగేర బస్టాండ్ కూడలిలో ఆదివారం సావిత్రీ ఫూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గట్టులో కూడా ప్రజాసంఘాల ఆధ్వర్